తెలంగాణ ప్రజావారధి

ప్రతి అడుగు నిజం వైపు



www.telanganaprajavaradhi.com


తెలుగు దినపత్రిక

హైదరాబాద్ | శనివారం | 07 - 02 - 2026 | ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి | పేజీలు : 4


# మీ బిడ్డగా ఆశీర్వదించండి.. ప్రజా సేవకుడిగా ఉంటా

## 1వ వార్డు అభ్యర్థి పల్లెర్ల వెంకన్న

- వెంకన్నకు ప్రజల నుంచి విశేష ఆదరణ
- వార్డులో ఇంటింటికి ముమ్మర ప్రచారం



**ప్రజావారధి/మోత్కూరు**

మీ బిడ్డగా ఆశీర్వదించండి..ప్రజా సేవకుడిగా నిత్యం మీకు అందుబాటులో ఉండి పని చేస్తానని మోత్కూరు మున్సిపాలిటీ 1వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి పల్లెర్ల వెంకన్న తెలిపారు. 1వ వార్డు పరిధిలో ఆయన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థిస్తున్న వెంకన్నకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తున్నది. ప్రచారంలో ప్రతిఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ వారి ఆశీస్సులు తీసుకుంటున్నారు. ఈ ప్రాంత బిడ్డగా, యువకునిగా గత కొన్నేండ్లుగా సేవ చేస్తూ ప్రజల మధ్యనే ఉంటున్నానని, తనకున్న దాంట్లో కొంత నలుగురికి సాయం చేస్తున్నానని తెలిపారు. ప్రజా సేవకుడిగా ఒక్క అవకాశమిస్తే మీ కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటానని, అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. సీసీ రోడ్లు, మురికి కాల్వల నిర్మాణం, వీధి లైట్లు, తాగునీటి కష్టాలు లేకుండా చూస్తానని హామీ ఇస్తున్నారు. కోతుల బాధతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వాటి నుంచి విముక్తి కోసం తగిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయిస్తానని, వార్డులో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి కల్యాణలక్ష్మీ, షాదీముబాకర్ చెక్కులు, ఇతర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, ఇబ్బందులను సత్వరమే పరిష్కరించేందుకు అహర్నిశలు పని చేస్తానన్నారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, స్థానిక నాయకుల సహకారంతో వార్డును అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు. ఒక వ్యక్తిగానే ఎన్నో సేవా కార్యక్రమాలు చేశానని, ఎందరికో సాయం చేశానని, కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నందున ప్రజా సేవకుడిగా తనకు ఒక్క అవకాశమివ్వాలని ప్రజలను కోరారు. చెయ్యి గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.





ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
శనివారం
జనరల్ న్యూస్
07 - 02 - 2026


# ప్రజా సమస్యల పరిష్కారం..అభివృద్ధే లక్ష్యం

## ఒక్క అవకాశమివ్వండి.. సేవకుడిగా పనిచేస్తా



### 11వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి పసల మరియన్న

**ప్రజావారధి/మోత్కూరు**

ప్రజా సమస్యల పరిష్కారం..అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని మోత్కూరు మున్సిపల్ 11వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి పసల మరియన్న ప్రజలకు హామీ ఇస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 11వ వార్డులో ఆయన ఇంటింటికి వెళ్లి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ప్రజల నుంచి ఆయన విశేష ఆదరణ లభిస్తున్నది. ప్రజాసేవ చేయాలన్న లక్ష్యంతోనే రాజకీయాల్లోకి వచ్చామని, గత ఎన్నికల్లో పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయామని, ఒక్కసారి అవకాశమిస్తే సేవకుడిగా పనిచేస్తానన్నారు. నిరుపేదలకు, ఆపదలో ఉన్నవారికి ఎందరికో తమవంతుగా ఎన్నో రకాలుగా సాయం చేశామని, నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్య అందిస్తున్నామని తెలిపారు. వార్డుతో పాటు మున్సిపాలిటీ డెవలప్‌మెంట్ కోసం కౌన్సిల్‌లో ప్రశ్నించే వారిని ప్రజలు ఎన్నుకోవాలని, ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా నిధులను వార్డు అభివృద్ధి, ప్రజా అవసరాల కోసం ఖర్చు చేసేలా పని చేస్తానని తెలిపారు. సీసీ రోడ్లు, మురికి కాల్వలు, ప్రజలకు తాగునీరు, వీధి లైట్ల ఏర్పాటు, కోతులు, కుక్కల బాధ నుంచి విముక్తి లాంటి సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తానన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే మున్సిపాలిటీలో డెవలప్‌మెంట్ పనులు జరిగాయని, ఈ రెండేళ్ల కాలంలో ఎలాంటి పురోగతి లేదని, ప్రజలు కూడా అన్నీ గమనిస్తున్నారని తెలిపారు. 11వ వార్డుపై తనకు పూర్తి అవగాహన ఉందని, ప్రజల స్థితిగతులన్నీ తెలుసునని, ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలన్నీ వారికి అందేలా చూస్తానన్నారు. సమాజంపై అవగాహన ఉన్న, చదువుకున్న వారికి అవకాశమివ్వాలని, యువత కూడా ఆలోచన చేయాలని కోరారు. 11వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థిగా కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.





# ఒక్క అవకాశమివ్వండి..మీ బిడ్డగా సేవచేస్తా

## 11వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి కారుపోతుల వెంకన్న

- కొన్నేండ్లుగా ప్రజల మధ్యనే ఉండి పనిచేస్తున్న
- కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సంక్షేమం, అభివృద్ధి
- ప్రజలకు కోతుల బాధ నుంచి విముక్తి కల్పిస్తా



ప్రజావారధి/మోత్కూరు

గత కొన్నేండ్లుగా ప్రజల మధ్యనే ఉండి పని చేస్తున్నానని, ఒక్క అవకాశమిస్తే మీ బిడ్డగా సేవ చేస్తానని మోత్కూరు మున్సిపల్ 11వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కారుపోతుల వెంకన్న తెలిపారు. 11వ వార్డు పరిధిలో ఆయన కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. యువతను, ప్రజలందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. వెంకన్న నిర్వహిస్తున్న ముమ్మర ప్రచారంతో ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తున్నది. వార్డుపై తనకు పూర్తి అవగాహన ఉందని, ప్రజా సమస్యలన్నీ తెలుసునని, వాటి సత్వర పరిష్కారం కోసం పనిచేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని, ఎమ్మెల్యే, సామేల్, ఎంపీ




కిరణ్‌కుమార్‌రెడ్డి సహకారంతో సీసీ రోడ్లు, మురికి కాల్వలు, వీధి లైట్లు, తాగునీటి వసతుల కల్పన కోసం నిధులు మంజూరు చేయిస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, రేషన్ కార్డులు మంజూరు చేయించామని, తనను గెలిపిస్తే వాటన్నింటినీ మరింత సమర్థవంతంగా ప్రజలకు అందించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజలు కోతుల బెడదతో చాలా ఇబ్బందులు పడుతున్నారని, కోతుల బాధ నుంచి విముక్తి కోసం వాటిని పట్టించి అడవుల్లో వదిలేందుకు తగిన ప్రణాళికలు చేపడతామన్నారు. ప్రజలకు మరింతగా సేవ చేయాలన్న తపనతో యువకుడిగా మీ ముందుకు వస్తున్నానని, ఆశీర్వదించి గెలిపించాలని ఓట్లను అభ్యర్థించారు. 11వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థిగా చెయ్యి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
07 - 02 - 2026

# మీ బిడ్డగా..ప్రజాసేవకురాలిగా పనిచేస్తా

## 12వ వార్డు స్వతంత్ర అభ్యర్థి కూరెళ్ల సువర్ణనర్సింహ






### ఒక్క అవకాశమిచ్చి ఆశీర్వదించి గెలిపించండి

### వార్డు అభివృద్ధి..సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా

ప్రజావారధి/మోత్కూరు

మీ ప్రాంత బిడ్డగా ప్రజాసేవ చేసేందుకు మీ ముందుకు వస్తున్నానని, ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే మీ సేవకురాలిగా పని చేస్తానని మోత్కూరు మున్సిపాలిటీ 12వ వార్డు స్వతంత్ర అభ్యర్థి కూరెళ్ల సువర్ణనర్సింహ అన్నారు. మోత్కూరు మున్సిపాలిటీ 12వ వార్డు పరిధిలో ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చిన్నాపెద్ద తేడా లేకుండా ప్రజలందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ తమకు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. వార్డు సమస్యల పరిష్కారం, అభివృద్ధి, ప్రజా సేవ చేయాలన్న లక్ష్యంతో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని తెలిపారు. ఒక్కసారి అవకాశమిస్తే నిత్యం ప్రజల మధ్య ఉండి పని



చేస్తామని, వార్డు లో పార్టీలకతీతంగా అందరినీ కలుపుకుని చర్చించి సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానని, అభివృద్ధి పనుల కోసం కొట్లాడి నిధులు తెస్తామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరికీ అందించేలా నిరంతరం పనిచేస్తానన్నారు. సీసీ రోడ్లు, మురికి కాల్వలు, ప్రజలకు తాగునీరు, వీధి లైట్ల ఏర్పాటు, కోతులు, కుక్కల బాధ నుంచి విముక్తి లాంటి సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తానన్నారు. గత కొన్నేండ్లుగా ప్రజా జీవితంలోనే ఉన్నామని, కార్మికుల సమస్యలు, హక్కుల కోసం, ప్రజా సమస్య పరిష్కారం కోసం ఎన్నో పోరాటాలు చేశామన్నారు. వార్డుపై, ప్రజా సమస్యలపై పూర్తి అవగాహన ఉందని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తామని, 12వ వార్డు కౌన్సిలర్‌గా ఒక్క అవకాశమిచ్చి కుర్చీ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

